క్లుప్తంగా

సైనిక్ స్కూల్‌లో విద్యార్థికి సీటు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారం గ్రామానికి చెందిన చడపంగు కిరణ్‌కుమార్‌- నందిని దంపతుల కుమారుడు నవనీత్‌కుమార్ ప్రభుత్వం శనివారం ప్రకటించిన సైనిక్ స్కూల్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి సీటు సాధించినట్లు విద్యార్థి తల్లిదండ్రులు ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు. కరీంనగర్‌లోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశానికి ఎంపికైనట్లు తెలిపారు. నవనీత్‌కుమార్ ప్రస్తుతం ఘట్‌కేసర్ మండలంలోని కీసరలో గల ఎస్సీ గురుకులంలో 5వ తరగతి చదువుతున్నట్లు పేర్కొన్నారు. సీటు సాధించిన విద్యార్థిని, తల్లిదండ్రులను గ్రామానికి చెందిన పలువురుఅభినందించారు.

బూత్ కమిటీలు ఏర్పాటు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని నక్కగూడెం, దొండపాడు తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీలను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పులువురు నాయకులు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కొండారెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, శంకరాచారి, రామకృష్ణారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వెంకయ్య, జి.శ్రీనివాసరెడ్డి, రాంబాబు, యర్రారెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి



జిల్లా వైద్యాధికారి కోటాచలంకు వినతిపత్రం అందజేస్తున్న తక్కెళ్ల నాగార్జున

నేరేడుచర్ల : ఎండలు విపరీతంగా ఉన్నందున గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు, ఆశా వర్కర్లకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని కోరుతూ బీఎస్‌పీ నేరేడుచర్ల మండల ఇన్‌చార్జ్ తక్కెళ్ల నాగార్జున ఆదివారం సూర్యాపేటలో జిల్లా వైద్యాధికారి కోటాచలంకు వినతిపత్రం అందజేశారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు నాగార్జున తెలిపారు.

తాగు నీటి సమస్య పరిష్కారం



వెలిదండలో బోరు వేయిస్తున్న నాయకులు

గరిడేపల్లి : మండలంలోని వెలిదండ గ్రామంలో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్.. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి ఆదివారం గ్రామంలో ఆర్‌డబ్ల్యూఎస్ నిధులతో రెండు బోర్లు వేయించారు. దీంతో గ్రామంలో మంచి నీటి సమస్య పరిష్కారం అయింది. ఈ కార్యక్రమంలో మేకల నాగేశ్వరరావు, సాంబయ్య, కోటయ్య, జగన్‌మోహన్, రామారావు, నర్సింహారావు, మోహన్, రంగా, రాజు, యల్లయ్య, కిరణ్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న జోగయ్య ఫౌండేషన్ సభ్యులు

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన గుంజ బాబు ఇటీవల మృతి చెందాడు. ఆదివారం మృతుడి కుటుంబానికి కటికం జోగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.2500లు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికం వేణు, కోడి మల్లయ్య, సత్యనారాయణరెడ్డి, శ్రీను, ఆవుల నాగయ్య, సైదులు, సుధాకర్, వెంకన్న, సైదాబాషా, నాగరాజు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మం సేవలు మరువలేనివి



బ్రహ్మం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్ : సీపీఐ నాయకుడు రాంశెట్టి బ్రహ్మం సేవలు మరువలేనివని, ఆయన స్ఫూర్తితో ప్రజల పక్షాన పోరాటాలు చేద్దామని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం బ్రహ్మం వర్ధంతిని పురస్కరించుకుని హుజూర్‌నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్డులో గల బ్రహ్మం విశ్రాంతి ప్రాంగణం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కౌలుదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, నాయకులు రమేష్, సత్యనారాయణ, కృష్ణ, పాల్గొన్నారు.

సౌకర్యాలు లేక ఇబ్బందులు

- డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద మౌలిక వసతులు కరువు
- రోడ్లు, విద్యుత్ లేక ఇక్కట్లు
- వేసవిలో తాగునీటి సమస్య



మోతెలోని డబుల్ బెడ్ రూం ఇళ్ల మధ్య రోడ్లు వేయని అధికారులు

మోతె : మండలంలోని డబుల్ బెడ్ రూం ఇళ్లలో మౌలిక వసతులు కరువయ్యాయి. దీంతో ఆయా ఇళ్లలో నివాసముండే ప్రజలు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ఇళ్లకు కరెంటు సౌకర్యం లేదు. దీంతో రాత్రి వేళలో పాములు, తేళ్లు చొరబడుతున్నాయని ఇళ్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో తాగు నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. ఇక ఇళ్ల వద్ద రోడ్లు నిర్మించకపోవడంతో నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందని అంటున్నారు. అంతేకాకుండా తలుపులు, కిటికీలు శిథిలావస్థకు చేరాయని, తామే సొంత ఖర్చుతో మరమ్మతులు చేయించుకొని నివాసం ఉంటున్నట్లు తెలిపారు. అయితే ప్రభుత్వం మోతె మండలంలోని రావిపహాడ్, అప్పన్నగూడెం, విభళాపురం, మోతె, నామవరం గ్రామాలకు 170 ఇండ్లు మంజూరు చేసింది. దీంతో రావిపహాడ్‌- అప్పన్నగూడెం గ్రామాల్లో 40 ఇళ్లు, విభళాపురం- నాగయ్యగూడెం గ్రామాల్లో 40 ఇళ్లు, మోతెలో 67 ఇళ్లకు గాను 60 ఇళ్లు మాత్రమే నిర్మించారు. కానీ నామవరం గ్రామంలో కట్టాల్సిన 40 డబుల్ బెడ్ రూం ఇళ్లను అనివార్య కారణాల వల్ల ఇళ్లు నిర్మించలేదు. మోతె గ్రామంలో మిగిలిన 7 ఇళ్ల నిర్మాణానికి పిల్లర్లు నిర్మించి వదిలేశారు. అయితే ఇళ్లలో నివాసముంటున్న నాటి నుంచి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు లబ్ధిదారులు. ఇప్పటికైనా ఆయా ఇళ్లలో మౌలిక వసతులు కల్పించాలని వేడుకుంటున్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

డబల్ బెడ్ రూం ఇళ్ల వద్ద మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం. ఇళ్లో కరెంట్ లేదు. తాగడానికి నీరు దొరకడం లేదు. రోడ్ల సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నాం. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఇళ్ల వద్ద మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి.

– ఓరోజు నాగాచారి, అప్పన్నగూడెం, లబ్ధిదారుడు

ఈదురుగాలులతో కూడిన వర్షం



నేరేడుచర్లలోని జాన్‌పహాడ్ రోడ్డుపై కూలిన చెట్టును తొలగిస్తున్న పోలీసులు

హుజూర్‌నగర్ : పట్టణంలో ఆదివారం సాయంత్రం భారీ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో స్వల్పంగా వర్షం కురిసింది. దీంతో పట్టణంలో గాలులు వీచిన సమయంలో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఈదురుగాలులకు పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. కాగా, ఎండల తీవ్రతకు ఇబ్బందులు పడుతున్న ప్రజలకు వర్షం కురవడంతో ఉపశమనం లభించింది.

రోడ్డుపై విరిగిపడిన చెట్టు..

నేరేడుచర్ల : నేరేడుచర్లలో ఆదివారం రాత్రి భారీ ఈదురుగాలులతో వర్షం కురిసింది. గాలులకు జాన్ పహాడ్ రోడ్‌లో రోడ్డు వెంట చెట్టు విరిగి రోడ్డుపై పడింది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న ఎస్‌ఐ రవీందర్‌నాయక్ జేసీబీ సహాయంతో చెట్టును తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. భారీ ఈదురుగాలులకు రెండు గంటలకు పైగా విద్యుత్‌కు అంతరాయం కలిగింది.

ప్రజలకు ఉపశమనం..

గరిడేపల్లి : మండలంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈదురుగాలులు వీచాయి. వాతావరణం చల్లబడడంతో ప్రజలకు ఉపశమనం లభించింది.

నేలరాలిన మామిడి..

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం రాత్రి భారీగా ఈదురుగాలులు వీచాయి. పలు గ్రామాల్లో కొద్దిపాటి చిరుజల్లులు కురిసాయి. ఈదురు గాలులతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఎండ వేడిమికి అల్లాడుతున్న ప్రజలు చిరు జల్లులతో ఉపశమనం పొందారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కోత దశలో ఉన్న మామిడికాయ రాలింది.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



రామ్‌చంద్రానగర్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ, ఏఎస్‌ఐ

చిలుకూరు : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో చిలుకూరు మండలంలోని రామ్‌చంద్రానగర్, ఆర్లెగూడెం తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఎంపీడీఓ గిరిబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించాలని సూచించారు. తాగునీరు, కరెంట్, మరుగుదొడ్లు వంటి వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. బూత్‌ల వద్ద రోప్స్ ఏర్పాటు చేయాలని, దివ్యాంగులైన ఓటర్లకు ట్రై సైకిళ్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ బహిరంగ సభను జయప్రదం చేయాలి



బీజేపీ నాయకులతో సమీక్ష నిర్వహిస్తున్న పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్

చిలుకూరు : బీజేపీ నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి శానంపుడి సైదిరెడ్డి గెలుపు కోసం సోమవారం నల్లగొండలో నిర్వహించబోయే ఎన్నికల ప్రచార బహిరంగ సభలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్ కోరారు. ఆదివారం చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో జరిగిన పార్టీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. బహిరంగ సభలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు బొలిశెట్టి కృష్ణయ్య, మండల ఇన్‌చార్జి యాదా రమేష్, మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, బత్తిని శ్రీనివాస్, నాయకులు మోదుగు కృష్ణారెడ్డి, బత్తిని రామారావు, బసవయ్య, నాగచారి, అజ్మీర మనోజ్‌నాయక్, వెంకట్‌రెడ్డి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డి గెలుపే లక్ష్యం



కోదాడలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



గరిడేపల్లి : మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి

గరిడేపల్లి : బీజేపీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. ఆదివారం గరిడేపల్లి మండలంలోని కాసవారిగూడెం గ్రామంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజలు నరేంద్ర మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. మోదీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ బలపడిందని తెలిపారు. నరేంద్ర మోదీ గ్రామాల్లో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనిగల శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ కోకన్వీనర్ గుండెబోయిన వీరబాబు, మండల అధ్యక్షుడు నర్సింగ్ అంజయ్య, బాలరాజు, నర్సింహారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

నడిగూడెం : బీజేతోనే దేశాభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ బండారు కవిత అన్నారు. ఆదివారం నడిగూడెం మండలంలోని నారాయణపురంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, శోభారాణి, రౌతువర్మ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రెండంకెల సీట్లు సాధించబోతుంది

కోదాడ : దేశం అభివృద్ధిలో దూసుకుపోవాలంటే మోదీ మరోసారి ప్రధాని కావాలని, బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించడానికి ప్రతిఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ఆదివారం కోదాడలోని పలు వార్డుల్లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణలో బీజేపీ రెండంకెల సీట్లను సాధించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నూనె సులోచన, ఓరుగంటి కిట్టు, బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, సతీష్, జనార్దన్‌రావు, విశ్వనాథం, వంశీ, జయమ్మ, రవి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఖండన

మునగాల : పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఓ రోడ్‌షోలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను బీఆర్‌ఎస్ మండల నాయకుడు వేమూరి సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. మహిళలు ఉచిత బస్సు పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని, అవసమైతే మీరు కూడా ఉపయోగించుకోవచ్చని కేటీఆర్‌పై వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని తెలిపారు.

ఘనంగా మేడే వేడుకలు

గరిడేపల్లి : మండలంలోని వెలిదండ గ్రామంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ, భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాశెట్టి అంజయ్య, కామళ్ల శ్రీనులు జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామ కార్యదర్శి మేకల కనకారావు, కామళ్ల శ్రీను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుండు సైదులు, నాగేశ్వరరావు, సాంబయ్య, లక్ష్మయ్య, సైదులు, నాగరాజు, శ్రీహరి, కొమరయ్య, లచ్చయ్య, మల్లయ్య, సంతోష పాల్గొన్నారు.

అన్నదాన సత్రం అభివృద్ధికి సహకరించాలి



మాట్లాడుతున్న నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు సూర్యనారాయణచారి

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో గల విశ్వబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం అభివృద్ధికి తెలుగు రాష్ట్రాల్లోని విశ్వబ్రాహ్మణులు సహకరించాలని సత్రం కమిటీ అధ్యక్షుడు ఉద్దోజు సూర్యనారాయణచారి కోరారు. ఆదివారం క్షేత్రంలోని నిత్యాన్నదాన సత్రంలో జరిగిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగనున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షిక కల్యాణోత్సవాలకు తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు భోజన వసతి, అన్ని ఏర్పాట్లు చేసేందుకు, దాతల నుంచి సహకారం పొందేందుకు తీర్మానించి ఆమోదించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రెండు రాష్ట్రాలకు చెందిన కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి నెమ్మోజు వీరాచారి, ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వర్లు, కోశాధికారి క్రోసూరు బ్రహ్మయ్య, నరసింహాచారి, లక్ష్మణాచారి, నానరాచారి, వెంకటేశ్వర్లు, రమేష్, ముత్తాచారి, త్రయంబకాచారి, ప్రభాకరాచారి, వెంకటాచారి, కుమారాచారి, తదితరులు పాల్గొన్నారు.

అరుణోదయ రామారావుకు ఘన నివాళి



గరిడేపల్లి : వెలిదండలో రామారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కళాకారులు



కోదాడ : లాల్ బంగ్లాలో రామారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గరిడేపల్లి : మండలంలోని వెలిదండ గ్రామంలో రామారావు 5వ వర్ధంతిని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కమిటీ సభ్యుడు గుండు నాగేశ్వరరావు మాట్లాడారు. రామారావు తన ఇంటి పేరును అరుణోదయగా మార్చుకున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా అనేక మందిని కళాకారులుగా తీర్చిదిద్దారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరయ్య, లచ్చయ్య, ముత్తయ్య, రమేష్, నర్సయ్య, దాసు, సంతోష, రేణుక, సైదమ్మ, ఎల్ల మ్మ, రూతమ్మ, సుందరయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

దోపిడీ వ్యవస్థపై గర్జించిన రామారావు

కోదాడ : దోపిడీ వ్యవస్థపై తన పాటలతో గర్జించిన మహా గాయకుడు అరుణోదయ రామారావు అని, పేదల కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అన్నారు. ఆదివారం కోదాడలోని లాల్ బంగ్లాలో అరుణోదయ రామారావు 5వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వి.నరసింహారావు, అలుగుబెల్లి సత్యనారాయణరెడ్డి, అనంతరామయ్య, వీరబాబు, మైసయ్య, కొండలు, సలీం, సైదులు, నగేష్, నరసింహారావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనే విజయానికి సోపానం



మాట్లాడుతున్న గుండా రమేష్

భానుపురి : సత్ప్రవర్తనే విజయానికి సోపానాలు అని సామాజిక వేత్త, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండా రమేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని భగవద్గీత మందిరంలో దేవాలయాలు, ధార్మిక ఐక్య వేదిక ఆధ్వర్యంలో చిన్నారులకు నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని అన్నారు. అదేవిధంగా క్రమశిక్షణ, ఆధ్యాత్మిక ఆలోచనలతో విజయ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. సమయపాలన, క్రమశిక్షణ, సంస్కృతి సంప్రదాయాలు వ్యక్తిత్వ లక్షణాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక, వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతుల కన్వీనర్ నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్, భగవద్గీత మందిర అధ్యక్షులు మొరిశెట్టి రామ్మూర్తి, జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు, నాగవెల్లి దశరథ, దేవులపల్లి ప్రశాంతి, రాగి భాస్కరా చారి, శ్రీనివాస్, పర్వతం సంధ్యారాణి, శ్రీరంగం రాము, పబ్బతి వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది



హుజూర్‌నగర్ : వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న నర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు



గరిడేపల్లి : కల్మలచెరువులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

హుజూర్‌నగర్ : పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ తెలంగాణలో అత్యధిక స్థానాల్లో గెలవడం ఖాయమని ఆ పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కష్ణారెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఆదివారం హుజూర్‌నగర్‌లోని గణపతి దేవాలయంలో పట్టణ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణంలోని 1వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కూడా కంచర్ల కృష్ణారెడ్డికే మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బెల్లంకొండ అమర్‌గౌడ్, జక్కుల నాగేశ్వరరావు, నగేష్ రాథోడ్, దొడ్డ నర్సింహారావు, ముల్కపల్లి రాంబాబు, కోలా శ్రీనివాస్ గౌడ్, చంద్రమౌళి, పసుపులేటి నర్సింహారావు, నాగార్జున, దుర్గ, అంజి, తదితరులు పాల్గొన్నారు.

అబద్దాల హామీలతో అధికారంలోకి కాంగ్రెస్

గరిడేపల్లి : అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటుతోనే బుద్ధి చెబుతారని బీఆర్‌ఎస్ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం గరిడేపల్లి మండలంలోని కల్మలచెరువు గ్రామంలో నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ నేతలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, బచ్చల కూరి శ్రీను, వీరంరెడ్డి, రామ్ సైదులు, అంజి, కీత రామారావు, మాశెట్టి శ్రీహరి, సైదిరెడ్డి, త్రిపురం సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

నేరేడుచర్ల : కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్‌ఎస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి ఆరోపించారు. ఆదివారం నేరేడుచర్లలో బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, సైదులు, శ్రీధర్, లింగయ్య, నవీన్, మార్కండేయ, రాములు, సుందరయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీను, రాజేష్, సత్యనారాయణ, బుచ్చిరెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

మునగాల : పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఆదివారం బీఆర్‌ఎస్ మండల పార్టీ నాయకులు మండలంలోని నేలమర్రిలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కందిబండ సత్యనారాయణ, తొగరు రమేష్, తొగరు సీతారాములు, గోపిరెడ్డి నాగిరెడ్డి, పాశం లక్ష్మారెడ్డి, కోల ఉపేందర్‌రావు, నర్రా వెంకటరెడ్డి, నలబోలు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో ఇంటింటి ప్రచారం



మునగాల : నేలమర్రిలో..

రచయితలపై దాడి చేయడం తగదు

సూర్యాపేటటౌన్ : వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీలో రచయితలు గత నెల 28న నిర్వహించిన రాష్ట్ర స్థాయి సదస్సులోకి హిందుత్వ ఫాసిస్టు శక్తులు చొరబడి రచయితలపై భౌతిక దాడి చేయడాన్ని ఖండిస్తున్నట్లు సూర్యాపేట సామాజిక ఐక్య వేదిక కన్వీనర్ ఎల్.భద్రయ్య తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డీటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన చర్చా గోష్టిలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది తల్లమల్ల హస్సేన్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య, రమణాచారి, ఆయా సంఘాల నాయకులు నాగేందర్‌నాయక్, కరీం, నారబోయిన వెంకట్‌యాదవ్, చామకూరి నర్సయ్య, కోటయ్య, యోగానంద్, అంతయ్య, సిద్ధిక్, పాషా, ఆనంద్, భాస్కర్, సైదులు, వెంకటయ్య, దేవేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూర్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు

అర్వపల్లి : తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. ఆ తర్వాత యజ్ఞశాలలో మహాసౌర హోమం నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నప్రసాదసత్రంలో ఆదిత్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకులు కాకులారపు జనార్దన్‌స్వామి, నరేష్, ఇంద్రారెడ్డి, అర్చకులు రామశర్మ, వేణుగోపాలశర్మ, భక్తులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం

భానుపురి : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేసి తీరుతుందని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 30, 43వ వార్డుల్లో నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు షఫీఉల్లా, వెలుగు వెంకన్న, గట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం



హుజూర్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

హుజూర్‌నగర్ : ఉద్యోగస్తులు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ కోరారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన ఉద్యోగస్తులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటును ఉద్యోగస్తులు నూరు శాతం వినియోగించుకోవాలని కోరారు. అన్ని వర్గాల సంక్షేమానికి మంత్రి ఉత్తమ్ అండగా ఉంటారని, కావున ప్రతిఒక్కరూ హస్తం గుర్తుకు ఓటేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

బీజేపీవి మత రాజకీయాలు

గరిడేపల్లి : నల్లగొండ పార్లమెంటు ఎన్నికల్లో సీపీఎం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపునకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం మండలంలోని కొండాయిగూడెం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ పార్టీ తన అధికారాన్ని నిలుపుకోవటానికి కేవలం మతంపై ఆధారపడి రాజకీయాలు చేసుస్తోందని విమర్శించారు. ఈ విధానం దేశానికి చాలా ప్రమాదకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకట్‌రెడ్డి, అంబటి వెంకటరెడ్డి, ధైద యేసుపాదం, మాతంగి వెంకన్న, కొమ్ము కృష్ణయ్య, ప్రేమానందం, బందు రామయ్య, రాంబాబు, గోవిందారెడ్డి, కర్నె సైదిరెడ్డి, సంజీవరెడ్డి, వీరస్వామి, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తాం

హుజూర్‌నగర్ : పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి తెలిపారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్‌లో పలువురు సభ్యులు కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి మద్దతు ప్రకటించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.